తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

4-2- ఫిబ్రవరి 2026

సంపుటి 104

సంచిక 3

వెల 5 రూ.

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


## నేడు కడియం అనర్హత పిటిషన్‌పై విచారణ

**విచారణకు హాజరుకావాలని నోటీసు పంపిన స్పీకర్**

**ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ కొట్టివేత**

**ఇద్దరు ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి.. పెండింగ్‌లో తీర్పు**



హైదరాబాద్, **ఫిబ్రవరి 3 తరంగాలు**

ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసు ఇచ్చారు. బుధవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. అదే విధంగా అనర్హత పిటిషన్ దాఖలు చేసిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ వివేకానంద కూడా విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపారు. మొదట బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద వాదనలు నమోదు చేయనున్నట్లు సమాచారఆ తర్వాత కడియం శ్రీహరి వాదనలు తీసుకోనున్నారు. కాగా, 2025 నవంబర్ 20న స్పీకర్ ప్రసాద్‌కుమార్ కడియం శ్రీహరితో పాటు దానం నాగేందర్‌కు నోటీసులు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. తనకు వచ్చిన నోటీసులపై సమాధానం ఇచ్చేందుకు మరి కొంత సమయం కావాలని స్పీకర్‌ను అభ్యర్థి లేఖ రాశారు.



**కూలికి వెళ్తే..**

## ఆయువు తీరింది

**ట్రాక్టర్ బోల్తా పడటంతో నలుగురు కూలీల మృతి**

**డ్రైవర్ నిర్లక్ష్యమేనని పేర్కొన్న బాధితులు**

**జగిత్యాల జిల్లా మొగిలిపేటలో ఘోర ప్రమాదం**

2 లో



## ఇయు, అమెరికాతో ఒప్పందాల గుట్టు విప్పండి

**పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుల నిలదీత**

**ఏడుగురు కాంగ్రెస్, ఒక సిపిఎం సభ్యుని సస్పెన్షన్**

**రైతాంగ కష్టాన్ని అమ్మేశారు : రాహుల్ విమర్శ**

న్యూఢిల్లీ **ఫిబ్రవరి 3 తరంగాలు**

యురోపియన్ యూనియన్‌తో, అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వివరాలను పార్లమెంట్‌కు అందచేయాలని ప్రతిపక్షాలు లోక్‌సభలో డిమాండ్ చేశాయి. పార్లమెంట్‌ను విశ్వాసంలోకి తీసుకోవాలని, ఒప్పందాలపై ఉభయ సభల్లో చర్చ జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాగా ప్రతిపక్షం అనుసరిస్తున్న పద్ధతిపై రాజ్యసభలో పాలక పక్ష నేత జె.పి.నడ్డా తీవ్రంగా విమర్శించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై అన్ని వివరాలను ప్రభుత్వం అందచేస్తుందని చెప్పారదేశ భద్రతకు సంబంధించిన అంశాలపై తాను మాట్లాడాలనుకుంటున్నానంటూ అంతకుముందు లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తుండగా, పాలక పక్ష సభ్యులు అడ్డుకున్నారు. ఈ దశలో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు కొందరు స్పీకర్ కుర్చీ వైపు కాగితాలు చించి విసిరివేశారు. దీనిపై వెంటనే

వివరాలు2లో..

# ఓట్లు చీలొద్దు

**నామినేటెడ్ పోస్టులు ఇస్తామని రెబల్స్‌ను బుజ్జగించాలి**



**విభేదాలు పక్కనపెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్**

హైదరాబాద్, **ఫిబ్రవరి 3 తరంగాలు**

రెబల్స్ బెడద ఉన్నచోట వారికి నచ్చజెప్పాలని, నామినేటెడ్ పదవుల్లో కల్పిస్తామని హామీ ఇచ్చి పోటీ నుంచి తప్పుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ కాంగ్రెస్ ఓట్లు చీలొద్దని, మంత్రులందరూ జిల్లా లో పాగా వేసి పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని పిలుపునిచ్చా రుహైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌తో కలిసి మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన అనేక సర్వేలు కాంగ్రెస్‌దే పైచేయి అని చెబుతున్నాయని, ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలుంటే, వాటిని స్థానికంగానే వాటిని పరిష్కరించాలని సూచించారువెనకబడిన మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా స్థానాల్లో పక్కా విజయం సాధించేలా కార్యాచరణను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం, స్థానికంగా

వివరాలు2లో..

## కష్టపడ్డాం.. టికెట్ ఇవ్వరా?

**కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆందోళన**

**రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాటీల్లో టికెట్ దక్కలేదని అసంతృప్తి**

**కామారెడ్డిలో ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గీయులకు షాక్**

**ఒక్కరు కూడా టికెట్‌కు నోచుకోని వైనం**



2 లో

## భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ

**అమెరికాతో వాణిజ్య ఒప్పందం ద్వారా బహుళ ప్రయోజనాలు**

**వస్తు సుంకం 18 తగ్గుదల గొప్ప విజయం**

**ఎన్డీయే ఎంపీల పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 3 తరంగాలు**

అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపిస్తుందని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. న్యూఢిల్లీలో మంగళవారం నేషనల్ డెమోక్రాటిక్ కూటమి (ఎన్డీయే) ఎంపీలతో నిర్వహించిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా విధిస్తున్న వస్తు సుంకం 18 శాతానికి తగ్గడం భారత ఎగుమతిదారులకు లభించిన గొప్ప విజయమని అభివర్ణించారు. కొనియాడారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల దేశీయంగా

వివరాలు2లో..

## హార్వర్డ్, అంతరిక్షం వెళ్లినా.. నీ చెత్త బుద్ధి మారదు

**తెలంగాణకు కేసీఆర్ జాతిపిత**

**ఆంధ్ర పాలకుల బూట్లు తూడుస్తుంటే ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది?**

**సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం**



హైదరాబాద్, **ఫిబ్రవరి 3 తరంగాలు**

: కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి హేట్ స్పీచ్‌పై హిత బోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్

వివరాలు2లో..

## ఎస్ఎఫ్డీఆర్ ప్రయోగం సక్సెస్

**భారత అమ్ములపొదిలోకి మరో క్షిపణి**



2 లో

## లడ్డు'పై మరో కమిటీ

- అసలు అది నెయ్యేకాదు
- కెమికల్స్, రంగులతో తయారు
- క్యాబినెట్ ఎజెండా పక్కనపెట్టి నెయ్యి నివేదికపై పరిశీలన
- ఎజిని పిలిపించి తదుపరి కార్యాచరణపై చర్చ
- తొలుత పవన్‌కల్యాణ్‌తో మాట్లాడి మంత్రులకు పిలుపు
- దోషులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- మంత్రులు పయ్యావుల,



3 లో

**తెలంగాణలో**

## రిక్రూట్‌మెంట్ జీరో

**ఆరు గ్యారెంటీలు అక్షరాలా గారడీలే..**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్**



2 లో

## ఎస్ఎఫ్డీఆర్ ప్రయోగం సక్సెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: భారత రక్షణ వ్యవస్థ అమ్ములపొదిలోకి మరో అస్త్రం వచ్చి చేరింది. దేశ క్షిపణి వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు డీఆర్డీవో ప్రతిష్ఠాత్మకంగా తయారుచేసి న సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్జెట్ క్షిపణి (ఎస్ఎఫ్డీఆర్)ని మంగళవారం ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ప్ర యోగించి సక్సెస్ అయింది. గగనతలం నుంచి గగనతలంలోకే ప్రయోగించేందుకు ఈ క్షిపణిని ఉపయోగపడుతుంది. ప్రయోగ పరీక్షలో అన్ని రకాల సాంకేతిక వ్యవస్థలు సక్రమంగా పనిచేశాయని డీఆర్డీవో వర్గాలు ప్రకటించాయి. క్షిపణి ద్వారా సుదూరంగా ఉన్న శత్రు దే శాల లక్ష్యాలను సులభంగా ఢీకొట్టవచ్చని తెలిపాయి. ప్రయోగానికి అనేక సంస్థలు సహాయ, సహకారాలు అందించాయని పేర్కొన్నాయి.

## ఓట్లు చీలొద్దు

మొదటి పేజీ తరువాయి

పార్టీ ఎదుర్కొంటున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని మంత్రులను సీఎం ఆదేశించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, పాత, కొత్త నేతలు సమన్వయంతో పనిచేయాలని ఉద్బోధించారు. అంతర్గత విభేదాలను పక్కనపెట్టి, సమష్టిగా పనిచేయాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలన్నారు.గుర్తులపై జరిగే ఎన్నికలు కావడంతో పార్టీ శ్రేణులు ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలని సీఎం సూచించారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డి, సంజయ్ ఇకనైనా తమ మధ్య విభేదాలను పక్కన పెట్టాలని హితవు పలికారు. సమావేశంలో సీఎం, మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. జనరల్ స్థానా ల్లో బీసీలకూ బీఫాం ఇవ్వాలని సీఎంని కోరినట్లు సమాచారండిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జిల్లాల పర్యటనలో ఉండటంతో స మావేశానికి రాలేదని, వారితో తాను నేరుగా ఫోన్‌లో మాట్లాడినట్లు సీఎం తెలిపారు. స మావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహ రి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.ఏ పార్టీతో మాకు పొత్తు లేదు: పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌మున్సిపల్, నగరపాలక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాల్లో గెలుస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీకి ఏ పార్టీతో పోటీ లేదని, సొంతంగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. సీఎం సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులందరూ జిల్లాల్లోనే ఉండి, కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. తమ పార్టీకి రెబల్స్ బెడద లేదని, అన్ని చోట్ల వారు విత్‌డ్రా అయ్యారని వివరించారునేడు మిర్యాలగూడకు సీఎం.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణంలో పర్యటించనున్నారు. ముందుగా 200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

## హార్వర్డ్, అంతరిక్షం వెళ్లినా.. నీ చెత్త బుద్ధి మారదు

మొదటి పేజీ తరువాయి



రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని దుయ్యబట్టారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని విమర్శించారు. ‘ నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైంది ’ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారుమంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదని, రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలన్నారు. అమెరికా వెళ్లి హార్వర్డ్‌లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోదన్నారు. రేవంత్‌రెడ్డికి కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ద్వేష రాజకీయాలకు, నరం లేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అని అన్నారు.దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతిపితనే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది..? అని ఆయన సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా..? ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్‌రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కష్టపడ్డాం.. టికెట్ ఇవ్వరా?

కామారెడ్డి, : రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి తల నొప్పిగా మారాయి. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డ తమకు టికెట్ దక్కలేదని కొందరు నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నామినేషన్ల ఉపసం హరణకు చివరి రోజు కావడంతో రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లో టికెట్ దక్కని కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు. కామారెడ్డి జిల్లాలో అధికార పార్టీ కాంగ్రెస్‌లో వర్గపోరుతో పలువురు నాయకుల అ నుచరులకు టికెట్లు గల్లంతయ్యాయి. కామారెడ్డి మున్సిపాలిటీలో షబ్బిర్ అనుచరులకు కొందరికి టికెట్లు గల్లంతయ్యాయి. పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులకు కొందరికి చుక్కెదురయింది.ఇరువర్గాల అనుచరులు టికెట్ల కోసం చక్క ర్లు కొట్టినా, ఇద్దరి నాయకుల మధ్య సయో ధ్య కుదుర్చేందుకు డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఇరువురికి సమానంగా టికెట్లు కేటాయించడంతో ఇరువురికి చెందిన అనుచరులకు అందరికీ టికె ట్లు దక్కలేదు. దీంతో కొందరు నారాజ్‌లో ఉన్నారు. బాన్సువాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ టికెట్లు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అనుచరులకు దక్కాయి. నియోజకవర్గ ఇ న్చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి అనుచరులకు ఒక్కరికి కూడా టికెట్ లభించలేదు. దీంతో ఆయన అనుచరులు అసంతృప్తిలో ఉన్నారు. ఎల్లారెడ్డిలో మ్మెల్యే మదన్‌మోహన్ అనుకున్న వారికి టికెట్లు దక్కాయి. బిచ్కుందలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అనుకున్న వారికే టికెట్లు దక్కాయి. బీసీ మహిళకు అన్యాయం చేశారు బీసీ మహిళా అని కూడా చూడకుండా కాంగ్రెస్ పార్టీ నా యకులు డబ్బులకు తలొగ్గి టికెట్టు అమ్ముకున్నారంటూ సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన నీలం శ్రీలత ముదిరాజ్ ఆరోపించారు. 4వ వార్డు నుంచి టికెట్టు ఆశించిన శ్రీలతకు కాకుండా మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి డబ్బులకు లొంగి అధిష్టానం అనుమతి లేకుండానే మరొకరికి టికెట్ కేటాయించారని ఆరోపిస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బీసీ మహిళ అని కూడా చూడకుండా అన్యా యం చేశారని వాపోయారు. తనకు అన్యా యం చేసిన వారు నాశనమై పోతారని దుమ్మెత్తిపోశారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.నా భర్త ఆరోగ్యం బాగాలేకున్నా కనికరించరా?: వనపర్తిలో తన తాళి బొట్టును చూపిస్తూ 1వ వార్డుకు నామినేషన్ వేసిన అభ్యర్థి లక్ష్మి తన కుమారుడు అక్షయ్‌లతో కలిసి జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో బోరున విలపించింది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు తన భర్త రాగి వేణు కృషి చేశారని, ఇప్పుడు ఆయన ఆరోగ్యం బాగాలేక చావు బతుకుల మధ్య ఉంటే కూడా పార్టీకి కనికరం లేకుండా తమ కుటుంబానికి రావాల్సిన పార్టీ టికెట్ ఇతరులకు ఇవ్వడం ఏమిటని ఆమె ప్రశ్నించారుతమకు ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నందుకే మోసం చేస్తారా అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డిలను ప్రశ్నించారు. ఇతర పార్టీల నుంచి అసెంబ్లీ ఎన్నికల ముందు వచ్చిన వారికి పార్టీ టికెట్ ఇచ్చి పార్టీని నమ్ముకుని ఉన్న వారికి మాత్రం మొండి చెయ్యి ఏమిటని నిలదీశారు. చివరికి పార్టీ పెద్దలు బుజ్జగించడంతో నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారుబురఖా వేసుకుని నామినేషన్ ఉపసంహరణ కోదాడ మునిసిపాలిటీ 11వ వార్డులో నామినేషన్ ఉపసంహరణ సంఘటన ఆసక్తికరంగా మారింది. 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున దేవరపల్లి మల్లేశ్వరి బరిలో నిలవగా ఏకగ్రీవంగా కోసం వార్డు నాయకులు ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ తరఫున నామినేషన్ దాఖలు చేసిన దొడ్డిగర్ల గీత నామినేషన్ ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆమె తన నామినేషన్ ఉపసంహ రించుకునేందుకు బురఖా ధరించి మున్సిపల్ ఆఫీసుకు వచ్చి, నిబంధనల ప్రకారం నామినేషన్ ఉపంసహరించుకున్నారుఎవరి కంట పడుకుండా ఉండేందుకు, తన ఇష్టానికి వ్యతిరేకంగా బరిలో ఉండాలని ఒత్తిడి చేసేవారి నుంచి తప్పించుకునేందుకు బురఖా ధరించి రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే గీత నామినేషన్ ఉపసంహరించుకోవడంతో 11వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని దేవరపల్లి మల్లేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రూ.14 లక్షలకు టికెట్ అమ్ముకున్నారువరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అధిష్టానానికి ఎన్నికల తో తీవ్ర ఇబ్బంది నెలకొంది. మహబూబాబాద్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ సిట్టింగ్ కౌన్సిలర్‌గా ఉన్న తనకే మళ్లీ టికెట్ ఇస్తామని నమ్మించి, నామినేషన్ కూడా వేయిం చి, చివరి క్షణంలో తనకు బీఫామ్ ఇవ్వకుండా పార్టీకి సంబంధం లేని వ్యక్తి నుంచి రూ.14 లక్షలు తీసుకొని బీఫామ్ ఇచ్చి డీసీ సీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమ, ఎమ్మె ల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మోసం చేశారని బి వెంకన్న ఆరోపించారు. ఇదే మున్సిపాలిటీలో సీపీఐతో పొత్తు ఉంటుందని నమ్మించి, ఐదు కౌన్సిలర్ సీట్లు ఇస్తా మని, తర్వాత నాలుగు ఇస్తామని, చివరకు ఒక్కటి కూడా ఇవ్వకుండా తమ పార్టీకి చెం దిన వ్యక్తి చేత కాంగ్రెస్ పార్టీ పేరుతో నామినేషన్ వేయించి నమ్మించి గొంతు కోశారని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి ఆరోపించారు. తమ సిట్టింగు స్థానాలను కూడా తమకు ఇవ్వకుండా మొండి చేయి చూపిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. అయితే ఇక్కడ సీపీఐకి బదులు సీపీ ఎంకు నాలుగు సీట్లను కేటాయించడం విశే షం. జనగామ మున్సిపాలిటీలో 11వ వార్డు లో పొత్తు పేరుతో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న సీటును సీపీఐకి కేటాయించడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ నేత కొమ్మూరి ఇంటి ఎదుట కార్యకర్తలు ఆందోళనకు దిగారఆమనగల్లులో బీఆర్ఎస్ నేతల రచ్చ కుర్చీలు విరగ్గొట్టిన అసమ్మతి నేతలరంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డులకు సంబంధించి బీ-ఫారాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా రసాభాసగా మారింది. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అయితే, 14వ వార్డు అభ్యర్థిగా వస్పుల సాయిలు పేరును ప్రకటించడంతో వివాదం మొదలైంది. టికెట్ ఆశించిన వస్పుల సుగుణ అనుచరులు వేదికపైకి దూసుకెళ్లారు. ‘నెల రోజులుగా ప్రచారం చేసుకుంటుంటే, ఇప్పుడు మరొకరికి టికెట్ ఎలా ఇస్తారు?‘ అంటూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను నిలదీశారు. మాట మాట పెరగడంతో ఆగ్రహించిన కార్యకర్తలు ఫంక్షన్ హాల్‌లోని కుర్చీలను విరగ్గొట్టి నిరసనను వ్యక్తం చేశారు. నేతల మధ్య వాగ్వాదంతో కాసేపు అక్కడ ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పోటాపోటీ నిరసనలు, వాగ్వాదాల మధ్యే మాజీ ఎమ్మెల్యే మిగిలిన అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేశారు. టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు ’రెబల్స్’గా బరిలోకి దిగితే ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.కరసేవ చేసినా టికెట్ దక్కలేదకేసముద్రం(విజయక్రాంతి): మహబూబాబాద్ జిల్లాలో కరుడుగట్టిన బీజేపీ నాయకుడిగా, కరసేవకు వెళ్లి బీజేపీ బాలు నాయక్ అనే విధంగా పేరు గడించినా తనకు పార్టీ టికెట్ ఇవ్వకుండా మొండి చేయి చూపిందని కేసముద్రం మున్సిపాలిటీ 14వ వార్డుకు పోటీ పడుతున్న భూక్యా బాలు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. తన బాల్య దశ నుంచి బీజేపీ పట్ల విధేయత చూపుతూ, పార్టీని నమ్ముకుని జీవిస్తున్న తనకు అవకాశం కల్పించ లేదని వాపోయారు. 40 ఏళ్లకు పైగా పార్టీకి సేవ చేస్తున్న తనలాంటి వారికి అవకాశం వచ్చినప్పుడు పోటీ చేయడానికి టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలబడి సత్తా చాటుకుంటానని బాలు నాయక్ వెల్లడించారు.

# తెలంగాణలో రిక్రూట్‌మెంట్ జీరో

హైదరాబాద్, : తెలంగాణలో రిక్రూట్‌మెంట్ జీరో.. రెండు లక్షల ఉద్యోగాలు మొదటి ఏడాదిలోనే అని ఇచ్చిన గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ తెలిపారు.తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక గాంధీ మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేదని మంగళవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి ఫొటోలకు ఫోజులు కొట్టిన సీఎం, ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో “రిక్రూట్మెంట్ జీరో”గా మారిపోయిందని కాంగ్రెస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎండగట్టారుపట్టుమని పదివేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉందని, రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే అని హెచ్చరించారు.తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కున వేలేసుకుని క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదని, నిరుద్యోగులకు, విద్యార్థులకు చేస్తున్న ఈ ద్రోహంపై తాము కాంగ్రెస్ ప్రభుత్వం వెంటాడుతామన్నారు. మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్ల నుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికే మోసగించిన సర్కాంకేవలం నిరుద్యోగులను మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని తెలిపారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు 2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారని కేటీఆర్ తెలిపారుఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమఅన్నారు. మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని కేటీఆర్ తెలిపారు.

# ఇయు, అమెరికాతో ఒప్పందాల గుట్టు విప్పండి

మొదటి పేజీ తరువాయి

స్పీకర్ చర్యలు తీసుకున్నారు. సిపిఎం ఎంపిని, ఏడుగురు కాంగ్రెస్ ఎంపీలను ఈ సమావేశాల కాలానికి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. వారిలో సిపిఎం ఎంపి ఎస్.వెంకటేశన్, కాంగ్రెస్ సభ్యులు అమరిందర్ సింగ్ రాజా వారింగ్, గుర్దీప్ సింగ్ అజ్లా, హిబి ఎడెన్, డీన్ కురియకోస్, ప్రశాంత్ పడోల్, కిరణ్ కుమార్ రెడ్డి, మాణిక్యం ఠాగూర్ వున్నారు. అనంతరం లోక్‌సభ బుధవారానికి వాయిదా పడింది.అంతకుముందు మాజీ ఆర్మీ చీఫ్ నవరణె రాసిన పుస్తకంలోని వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ తన వాదనను కొనసాగించడానికి రాహుల్ గాంధీ ప్రయత్నించగా, స్పీకర్ ఓం బిర్లా అనుమతించకపోవడంపై రాహుల్ అభ్యంతరం తెలిపారు. ప్రతిపక్ష నేతగా తనను భారత్-చైనా సరిహద్దు సంఘటనలపై మాట్లాడేందుకు ఎందుకు అనుమతించడం లేదంటూ ప్రశ్నించారు. ప్రచురితం కాని పుస్తకంలోని వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఎలా మాట్లాడతారని స్పీకర్ ప్రశ్నించడంతో తాను ఆ ఆర్టికల్‌ను అథెంటికేట్ చేస్తున్నానని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ మేరకు తన సంతకంతో కూడిన ఆర్టికల్ ప్రతిని స్పీకర్‌కు అందచేశారు. పార్లమెంట్ సభ్యులు ఏదైనా డాక్యుమెంట్‌ను ధృవీకరించాలంటే అందులోని విషయాలు తమకు తెలిసినంతవరకు సరైనవేననిపేర్కొంటూ సంతకం చేసిన కాపీని అందచేయాల్సి వుంటుంది. కాగా, రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే తీర్మానంపై చర్చ కొనసాగుతోందిప్రధాని మోడీ రాజీపడ్డారు : రాహుల్ గాంధీలోక్‌సభ వాయిదా పడిన తర్వాత పార్లమెంట్ ఆవరణలో విలేకర్లతో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, అమెరికాతో కుదుర్చుకున్నా వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని మోడీ రాజీపడ్డారని విమర్శించారు. ఈ ఒప్పందం ద్వారా దేశ రైతాంగం కష్టాన్ని ప్రధాని అమ్మేశారని తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం గురించి రైతులకు అర్థం కాదు, మీ శ్రమను, రక్తాన్ని, చెమటను ఆయన ఒక్కసారిగా ఎలా ఆమోదం పొందింది. ఏమీ మారలేదు. కానీ ఒప్పందం నిన్న సాయంత్రం కుదిరిపోయింది. దీనికి కారణం మోడీనే, ఆయనపై తీవ్రమైన ఒత్తిడి వుంది. కోట్లాది రూపాయిలతో సృష్టించిన ఆయన ప్రతిష్ట ఎప్పుడైన పేలిపోవచ్చునని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రధానిపై వున్న ఒత్తిడేమిటని ప్రశ్నించగా అమెరికాలో అదానీపై కేసు వుందని వారు అదానీని లక్ష్యంగా చేసుకోకుండా వుండాలంటే ఇక్కడ దీన్ని ఆమోదించాల్సి వుందన్నారు. మరో కారణం ఎప్‌స్టీన్ ఫైల్స్ అని చెప్పారునవరణె వ్యాఖ్యలు, ఎప్‌స్టీన్ ఫైల్స్, టారిఫ్‌ల గురించి ఎలా లంగిపోయారో వంటి విషయాలు మాట్లాడేందుకు తనను అనుమతించడం లేదని ఈ విషయంలో ప్రధాని భయపడుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రతిపక్ష నేతను అనుమతించకపోవడం చరిత్రలోనే మొదటిసారని అన్నారు.మండిపడ్డ బిజెపికాంగ్రెస్ దేశ ప్రయోజనాలకు అనుకూలంగా వుందా లేక వ్యతిరేకమా తెలుసుకోవాలనుకుంటున్నామని బిజెపి ఎంపి అనురాగ్ థాకూర్ మంగళవారం వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఆవరణలో విలేకర్లతో మాట్లాడుతూ ఆయన, రాహుల్, ఇతర పార్టీల నేతల మాటల్లో భారత్ వ్యతిరేక మనస్తత్వం బాగా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పార్లమెంట్ కార్యకలాపాలు కొనసాగేందుకు అనుమతించడం లేదన్నారు.

## కూలికి వెళ్తే.. ఆయువు తీరింది

మల్లాపూర్, : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేటలో వ్యవసాయ కూలి పనులకు వెళ్లి ట్రాక్టర్‌లో సాయంత్రం తిరిగి వస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మొగిలిపేట గ్రామ శివారులో ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీలు సుమారు పదిహేను మంది పనులు ముగించుకొని సాయంత్రం ట్రాక్టర్‌లో ఇంటికి బయలుదేరారు. చెరువు గట్టుపైన ఉన్న రోడ్డుపై డ్రైవర్ ఎర్రం శెట్టి గంగాధర్ (36)ట్రాక్టర్ ను అతివేగంగా నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న నీటి గుంతలో పడింది.దీంతో సంపంగి సాయమ్మ (42), మంగళరాపు లలిత (42),రొడ్డ వైష్ణవి (13),పెద్దిరెడ్డి గంగు (45)లు అక్కడిక్కడే మృతి చెందారు. ఎల్ల గంగు (75) పరిస్థితి విషమంగా ఉండడంతో మెట్‌పల్లి ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మిగిలిన కూలీలకు చిన్న చిన్న గాయలతో బయట పడ్డారు.కాగా సంఘటనకు కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ గంగాధర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463
తరంగాలు
Tharangalu Daily News Paper



# లడ్డు'పై మరో కమిటీ



అమరావతి : తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని, సిబిఐ ఇచ్చిన నివేదిక, సిఐబి సమర్పించిన ఛార్జిసీటు, ప్రభుత్వానికి ఇచ్చిన వివరణను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునేందుకు పరిపాలనా కమిటీని వేస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. అయితే తొలుత ఆమోదించిన ఏజెండాను పక్కనబెట్టి తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై చర్చించారు. తొలుత డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో మాట్లాడిన అనంతరం మంత్రులతోనూ మాట్లాడారు. ఛార్జిషీటు, సిఐబి ఇచ్చిన నివేదిక, అనబంధ ఛార్జిషీట్లు పరిశీలించి ఏమి చేయాలనే అంశంపై మాట్లాడేందుకు అడ్వకేట్ జనరల్‌నూ పిలిపించారు. ఆయనతోనూ క్యాబినెట్లో వివరణ తీసుకున్నారు. సిట్ ఇచ్చిన నివేదికపై సిఎం మంత్రులకు వివరించారు. ఎక్కడ ఎలా కల్తీ చేశారు. డాక్యుమెంట్లు ఎలా మార్చారు. అధికారుల పాత్ర, తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండాలన్న అంశంపై సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం అక్కడ జరిగిన చర్చల వివరాలను సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రను కాపాడటమే ప్రథమ ధ్యేయమని, దోషులపై సింఘాల్‌ను బదిలీ చేశామని తెలిపారు. అప్పటి ఛైర్మన్‌గా ఉన్న సుబ్బారెడ్డి వ్యవహారం తేల్చేందుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ ఆధ్వర్యంలో విచారించిన సిట్ ఛార్జిషీటు, అనుబంధ ఛార్జిషీట్లు దాఖలు చేసిందని, కోర్టు ఛార్జిషీటును అధికారికంగా కాగ్నిజెన్స్‌లోకి తీసుకున్న తరువాత అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. సమర్పించిన నివేదికలో తిరుమలకు సరఫరా చేసిన ట్యాంకర్లలోనూ, టిన్నల్లోనూ అసలు నెయ్యిలేదని తెలిపారు. నెయ్యి సరఫరా, టెండర్ల నిబంధనల సడలింపు, నాణ్యతాలోపాలు, తప్పుడు పత్రాల సమర్పణ వంటి తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నట్లు తేల్దింన్నారు. 2019 తరువాత టెండర్లకు, నాణ్యతా పరిశీలనకు అనవసర సడలింపులు ఇచ్చారని తెలిపారు. రూ.250 కోట్ల టర్నోవర్ స్థాయిని రూ.150 కోట్లకు తగ్గించారని పేర్కొన్నారు. పాలు కొనుగోలు లేకపోయినా అర్హత కల్పించడం వంటి చర్యలు ఉద్దేశపూర్వకంగా చేశారని వివరించారు. నెయ్యి నమూనాలను పరిశీలించిన ఎన్‌డిడిబి, సిఎఎల్‌ఎఫ్ ల్యాబ్ నివేదికల్లో కల్తీపదార్థాలు, సోయాబీన్, సన్‌ఫ్లవర్ రేప్‌సీడ్, కాటన్‌సీడ్, షిప్‌అయిల్, బీఫ్‌టాలో, లార్డ్ మొదలైనవి ఉండేందుకు అవకాశం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ నివేదిక ఆధారంగానే సిఎం ఈ అంశాలను ప్రస్తావించారని తెలిపారు. 2022లో సిటిఆర్‌ఎఫ్ఐ ల్యాబ్ ఇచ్చిన హెచ్చరికలను పట్టించుకోలేదని సుమారు రూ.58 లక్షల లీటర్ల వరకూ కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు నివేదికలో వెల్లడించారని తెలిపారు. టెండర్లలో పాల్గన్న పలు సంస్థలు తప్పుడు పత్రాలతో వేర్వేరు సంస్థల పేర్లతో టెండర్లలో పాల్గన్నాయని వివరించారు. దీనిపై అప్పటి ఎఈఓ ధర్మారెడ్డి, అనిల్‌కుమార్ సింఘాల్, బాలాజీ వంటి సీనియర్ అధికారుల పేర్లు ప్రస్తావనకు వచ్చాయని పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్లో నిర్ణయించినట్ల తెలిపారు. దీన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు స్వల్పకాలిక పరిపాలనా కమిటీని వేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నిర్ణీత కాలవ్యవధిలో విచారణ పూర్తిచేసి తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని తెలిపారు. తిరుమలకు వచ్చేవారి విశ్వాసం, పవిత్రత, కాపాడటం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా శ్రీవారి క్షేత్ర పవిత్రను కాపాడుతూ దోషులపై కఠిన చర్యలు తీఉకోవమే తమ ధ్యేయమని క్యాబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడినట్లు పేర్కొన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై క్యాబినెట్లో మూడు గంటలపాటు చర్చించినట్లు తెలిపారు. సిట్ నివేదికలో పేర్కొన్న అంశాలపై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరగ్గా మంత్రులు తమ అభిప్రాయాలు తెలిపారని వివరించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తిరుమల దేవస్థానం పవిత్రతకు భంగంగ కలిగించిన కల్తీ నెయ్యి వ్యవహారంపై సుదీర్ఘంగా చర్చించి అక్కడకు వచ్చేవారి మనోభావాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సృష్టికి విరుద్ధంగా పాలు లేకుండా నెయ్యి తయారు చేశారని అన్నారు. సిబిఐ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికపై చర్చించి ఎవరు ఎంతపెద్దస్థాయిలో ఉన్నా వారిని శిక్షించకుండా వదలకూడాదని నిర్ణయించినట్లు తెలిపారు. సిట్ వేదికలో అప్పటి సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలా వద్దా అనేది సూచించలేదని, దీనిపై ప్రభుత్వ ఏర్పాటు చేసే కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి పయ్యావుల సమాధానం ఇచ్చారు. కల్తీ జరిగింది నిజమని, ఏ రూపాల్లో జరిగిందనేది నివేదికల్లో ఉందని, అయితే ఛార్జిషీటు పూర్తిగా పరిశీలించి న్యాయపరమైన సలహాల అనంతరం ముందుకు వెళతాయని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'శ్రీరామ్ లైఫ్' బంపర్ ఆఫర్!

**10వ తరగతి టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులు**
**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 'మిషన్ 10త్ క్లాస్' పోస్టర్ ఆవిష్కరణ**
**విద్యార్థులకు ఇది ఒక గొప్ప ప్రోత్సాహం: ప్రధానోపాధ్యాయుల హర్షం**

నర్సింహులపేట ఫిబ్రవరి 03 తరంగాలు

తెలంగాణ రాష్ట్రంలోనిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభా వంతులైన పదవ తరగతి విద్యార్థుల కోసం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఒక అద్భుతమైన నగదు బహుమతుల పథకాన్ని ప్రకటిం చింది. "మిషన్ 10త్ క్లాస్ – చదువుకో తెలంగాణ" కార్యక్రమం లో భాగంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమ తులను విద్యార్థులకు అందజే యనున్నట్లు పైలెట్ మేనేజర్ తిరుపతి తెలిపారుమండల ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం నర్సింహులపేట మండల పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్ను స్థానిక నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆవిష్కరించారు. 2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులం దరూ ఈ పోటీకి అర్హులని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సింహుల




పేట గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్, గ్రామ పంచా యతీ కార్యదర్శి . వెంకటేశ్వర్లు, కొండబత్తిని జగదీశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డెవలప్మెంట్ ఆఫీసర్ మార్క రమేష్, కోమిరె ఉపేందర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎంప్లాయ్ గుర్రాల నాగేష్, వెంకటేశ్వర్లు, సేల్స్ ఆఫీసర్ ఎర్ర రవి ఎడ్ల ఎల్లందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా గూడెల్లి సదన్ కుమార్..

పరకాల ఫిబ్రవరి 03 తరంగాలు;

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పరకాల పట్టణం 11వ వార్డ్ అభ్యర్థిగా గెలుపు దిశగా ఉన్న గూడెల్లి సదన్ కుమార్ ని మంగళవారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి టిక్కెట్ నిర్ణయించారు. 11వ వార్డులో మిగతా ప్రత్యర్థుల మీద గెలుపొంది,కాంగ్రెస్ జెండా ఎగరవెయ్యాలన్నారు. టిక్కెట్ కి సహకరించిన పార్టీ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వ్యక్తికి పార్టీ టికెట్ ఇవ్వడం పై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ మాదారం కాలని పోచమ్మ గుడి వద్ద వేడుకలు నిర్వహించి ఆ తల్లి ఆశీర్వాదంతో గెలవాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు మంద నాగరాజు పసల అన్న స్వామి. గూడెల్లి రంజిత్ కుమార్ సూదమల్ల కిషోర్ సాదిక్ పాషా సిద్దిక్ భాష పెండెల ప్రతాప్ గూడెల్లి నాగేంద్రబాబు గూడెల్లి కార్తీక్ గూడెల్లి రాహుల్ విక్రం గూడెల్లి దశరథం గూడెల్లి శివకుమార్ గూడెల్లి పైడి మంద వెంకటేష్ అల్లూరి యువతేజ నాగెల్లి కుమారస్వామి బోట్ల జయపాల్ నాగేల్లి సంతోష్ గూడెల్లి సారమ్మ గూడెల్లి సరోజన పెండేల స్వరూప గుడెల్లి రాణి గూడెల్లి కొమరమ్మ సావటి ఇంద్ర బోట్ల సహన తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పసుల

## లలిత వెంకట్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి.

### చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్.



కల్వకుర్తి ఫిబ్రవరి 3 తరంగాలు ప్రతినిధికల్వకుర్తి పట్టణంలోని 16వ వార్డులో పసుల లలిత వెంకట్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్ ఇంటి ఇంటి ప్రచారం చేపట్టారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంత వ్యక్తి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండడం ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండడం మన అదృష్టమని అధికారం లో ఉన్న పార్టీకి ఓటు వేస్తే 16వ వార్డు ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడం తన బాధ్యతగా భావించి శరవేగంగా అభివృద్ధి





పనులకు శ్రీకారం చుడతానని బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు.పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ వుంటుందనిఅధికారపార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని 16వ వార్డు అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు.ఈ ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 16వ వార్డుప్రజలుతదితరులుపాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



తొర్రూరు, ఫిబ్రవరి 3,తరంగాలు : పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమని నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యశస్విని రెడ్డి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నాయకురాలని, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల ఆశీస్సులతో వారు




రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. మొత్తం కార్యక్రమం ఆహ్లాదకరంగా, ఆనందోత్సాహాలతో కొనసాగింది.

## 13వ వార్డు జవాజి రామస్వామి యాదవ్‌కు
## బీఆర్ఎస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**మాజీఎమ్మెల్యే జైపాల్ యాదవ్. మాజీ చైర్మన్ ె**
**వాడ్మాసత్యం నమ్మకాన్ని వమ్ము చేయను అంటున్న అభ్యర్థి రామస్వామి యాదవ్**




కల్వకుర్తి ఫిబ్రవరి 2 తరంగాలు ప్రతినిధికల్వకుర్తి మున్సిపాలిటీ బీఆర్ఎస్ 13 వ వార్డు అభ్యర్థి జవాజి రామస్వామి యాదవ్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ చైర్మన్ హెడ్మా సత్యం బిఫామ్ అందజేత. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 420 అని కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కల్వకుర్తి ప్రజలు కంకణం కట్టుకొని మరి ముందుకు వస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ అన్ని వార్డులలో భారీ మెజారిటీతో గెలుపొందుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తలసాని జనార్దన్ రెడ్డి. 21 వార్డ్ మాజీ కౌన్సిలర్ సైదుల్ గౌడ్. విశ్వనాథం. శ్రీధర్. శ్రీకాంత్. ప్రశాంత్. మధు. సాయి వినీల్. అనిల్. అఖిలేష్. రాహుల్. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

### ఆకట్టుకున్న విద్యార్థుల బోధన వేషధారణ



చెన్నారావుపేట ఫిబ్రవరి 3 తరంగాలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాగరాజు డీఈఓగా, ఆర్. కీర్తన హెచ్‌ఎంగా, మధునిషా ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల నిర్వహణ, తరగతి గదుల పర్యవేక్షణ, ఉపాధ్యాయులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించారు. ల ప్రదర్శనలు, ప్రసంగాలు, క్రమశిక్షణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించబడినట్లు హెచ్‌ఎం తేజావత్ జయ తెలిపారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి,



ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జడ్జిలుగా ఉపాధ్యాయులు గజవెల్లి సుందర్, వర్ధెల్లి సతీష్ కుమార్ వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 3,తరంగాలు: పదో తరగతి విద్యార్థులు విద్యా ప్రగతిలో మరింత మెరుగ్గా ఉండేవిధంగా ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మల్లక్ పల్లి లోని ఉన్నత పాఠశాలలోని పదో తరగతిని కలెక్టర్ సందర్శించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న తరగతిలో పాఠ్యాంశాల బోధన గురించి కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్ట్ ల గురించి ఆరా తీశారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని కలెక్టర్ అడిగారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అక్కడే ఉన్న డీఈవో ఎల్ వి గిరిరాజ్ గౌడ్ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన నాలుగు, ఐదు తరగతులను నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు మెనూ ఏంటి, ఏం వండారు, ఎంతమంది విద్యార్థులకు వంట చేశారు అని మధ్యాహ్న భోజనం వండిన నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఇదే మండలంలోని నారాయణగిరి లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి బాలికలు, బాలుర సెక్షన్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికల తరగతిలో నేచురల్ రిసోర్సెస్( సహజ వనరులు) అనే పాఠ్యాంశ బోధన సాగుతుండగా విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యాంశాన్ని చదివించారు. విద్యార్థినులకు అప్పటికప్పుడే నేచురల్ రిసోర్సెస్ ఏంటి అనే ప్రశ్నకు జవాబులు రాయాలని చెప్పగా విద్యార్థినిలు సమాధానాలు రాశారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలుర సెక్షన్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ డాక్టర్ బి. రాంధన్, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు, విద్యార్థుల ప్రగతి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉపాధ్యాయుల డైరీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ఏ విధంగా రివిజన్ చేయిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు బాగుండటంతో పాటు , పదో తరగతి బాలికలు విద్యా ప్రగతి పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను చదువులో మరింత మెరుగుపరచాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ (రివిజన్) చేయించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎంఈవో డాక్టర్ బి.రాంధన్ , తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో కమటం అనిల్ కుమార్, మల్లకపల్లి, నారాయణగిరి గ్రామాల సర్పంచులు గిన్నారపు లత, పుట్ట రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ ప్రతినిధి,3 ఫిబ్రవరి, తరంగాలు: వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. సఖి



కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# నివాళర్పించిన చల్లా ధర్మారెడ్డి..

పరకాల,ఫిబ్రవరి 03, తరంగాలు: పరకాల సీనియర్ జర్నలిస్ట్ గోగుల నాగరాజు తండ్రి గోగుల జగదీశ్వర్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి స్వగ్రామమైన మొగుళ్ళపల్లిలో ఉన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ టోర్నమెంట్.

**గామీణ క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ దోహదం చేస్తుంది**

**: చెన్నారావుపేట మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ**

**శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యం బాగుంటుంది తహసిల్దార్ అబిద్ అలీ**



చ్రెన్నారావుపేట ఫిబ్రవరి 3 తరంగాలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ఈరోజు సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట సాయి శివానంద్ అధ్యక్షతన జరిగిన క్రీడా పోటీలలో ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ ,మండల తహసిల్దార్ అబిద్ అలీ, ఎంఈఓ బైరి సరళ పాల్గొన్నారు. ఉప్పరపల్లి ,చెన్నారావుపేట ,పాపయ్యపేట జల్లి,అమీనాబాద్ ఐదు క్లస్టర్లు కలిపి మండల స్థాయి మహిళలు మరియు పురుషుల విభాగంలో కోకో, కబడ్డీ ,వాలీబాల్ అథ్లెటిక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పెషల్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ టోర్నమెంటు దోహదపడుతుందని తెలిపారు. తహసిల్దార్ అబిద్ అలీ మాట్లాడుతూ ప్రతినిత్యం యువతీ యువకులు కనీసం గంటసేపైనా వ్యాయామం



,ఆటల్లో పాల్గొనాలని, శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యము బాగుంటుందన్నారు. వివిధ గ్రామాల నుంచి వందలాది మంది క్రీడాకారులు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు వీరగాని స్వప్న, బిక్షపతి , మంజుల ,నరసింహ రాములు, రమేష్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ జట్ల మధ్య ఆసక్తికరంగా పోరుకొనసాగింది.

# పరకాలలో కాంగ్రెస్--బీజేపీలకు షాక్..

### 12,14 వార్డుల్లో బీఆర్ఎస్ లో చేరికలు..

పరకాల ఫిబ్రవరి 03 తరంగాలుమున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పరకాల పట్టణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడుతూ 12వ, 14వ వార్డులకు చెందిన కీలక నాయకులు మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మాజీ కో--ఆప్షన్ ఎండి ఖాజా, ఎండి అబ్రార్, ఏరుకొండ అవినాష్, బాలాజీ బ్రహ్మం, కనుగుల నరేష్, బోయిని గణేష్, దంచనాల హరీష్, బండి అభిలాష్,



దంచనాల శ్రీకాంత్, బండ అరవింద్ (కన్ని) తో పాటు పలువురు ప్రముఖ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్స్

### 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: -కందునూరి శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు




కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి. 03, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఐటియు కేసముద్రం మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ సభ్యులు పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్.. నంబి కిషోర్ కు సమ్మె నోటీసు ఇవ్వడ మైనది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రైతులకు ప్రజలకు అండగా నీలువల్సింది పోయి బడా పెట్టుబడి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి దేశ సంపదను కార్మికుల శ్రమను బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దోచిపెడుతుందని అన్నారు. పెట్టుబడిదారి వర్గానికి కార్పొరేట్లకు మడుగులొత్తుతూ దేశంలోని కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఆశ వర్కర్లు స్వచ్ఛంద సేవకులుగా కాకుండా రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలి 45 , 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలనీ కనీస వేతనం నెలకు రూ. 26వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, ఎల్ఐసి లో విదేశీ పెట్టుబడులను అనుమతించరాదని రైతుల మోటార్లకు మీటర్లు విధించే నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు అఖిలభారత ఫెడరేషన్ల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్, రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు ఉపాధి హామీ కూలీలు అందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప మల్లీశ్వరి కోమల సువార్త దేవేంద్ర ఉపేంద్ర జ్యోతి అనిత స్వరూప శారద సుజాత జ్యోతి స్వర్ణలత స్వరూప విజయ నాగమణి సుజాత సుగుణమ్మ వనమాల సుజాత నీల అమృత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులే జన సారథులు

**తరంగాలు జాతీయ దిన పత్రిక**

**2026 క్యాలెండర్ నుఆవిష్కరించిన జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్**





కల్వకుర్తి,ఫిబ్రవరి 3, తరంగాలు ప్రతినిధి:

మాడుగుల మండలం కలకొండ గ్రామంలో జనని ఫౌండేషన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ తమ అక్షరాలతో సమాజాన్ని సరైన మార్గంలో నడిపే జర్నలిస్టులే నిజమైన జనసారథులని స్వతంత్ర పోరాటం నుంచి నేటిదాకా సమాజాన్ని ముందుకు నడిపించడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనియమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ పత్రికలు తమ భాగస్వామ్యాన్ని అందించాయని పేర్కొన్నారు. పాత్రికేయులు నిజాయితీగా వార్తలు రాసినప్పుడే సమాజంలో ఉన్నసమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వారు అభిప్రాయపడ్డారు. నాయకులు ఎన్ని పనులు చేసిన వాటిని దృష్టికి తెచ్చేది జర్నలిస్టులు రాసే వార్తలు మాత్రమేనని అన్నారు.ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా పక్షాన నడుచుకుంటూ నిత్యం వారి శ్రేయసుకు కృషి చేస్తారని అన్నారు.అందుకే పత్రిక జర్నలిస్టులు అంటే తనకు అమితమైన అభిమానం ఉందని ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడంలో తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలో న్యాయం, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలకు సత్యనిష్ఠమైన సమాచారం అందిస్తూ చట్టబద్ధమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతున్నందుకు తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్స్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థులకు బిఫామ్ ఇస్తున్న

# బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి

**కేసముద్రం మున్సిపాలిటీ బీఆర్ఎస్ వార్డు అభ్యర్థులకు బిఫామ్ అందజేత**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి. 03, తరంగాలు:బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులకు మంగళవారం పార్టీ బీఫార్ములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి,జిల్లా నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, మాజీ చైర్మన్ మర్రి రంగారావు, మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్ ,టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ అధ్యక్షులు మొదం రవీందర్ గౌడ్, జాటోత్ హరీష్ నాయక్ ,గుంజపడుగు కొమ్మలు, మాజీ ఎంపీటీసీలు ఆగే వెంకన్న, ఊకంటి యాకూబ్ రెడ్డి, కొమ్ము రాహుల్, తరాల సంపత్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

అభ్యర్థుల జాబితా.....

01. జాటోత్ సుజాత హరీష్ నాయక్02. దరావత్ రవీందర్03. బాదావత్ పవన్ కళ్యాణ04. దూడపాక కృష్ణ05. లింగాల రాజమణి06. పాయిరాల శరత్ యాదవ్07. రావుల వినయ్ రెడ్డి08. పేర్నేని సౌజన్య శి09. రావుల కావ్య రెడ్డి శ్రీనాథ్ రెడ్డి10. మేకల శారద సురేష్11. ఆగే రాము12. సంగే రజిత13. కన్నెబోయిన సుజ శ్రీనివాస్14. బానోత్ అరుణకుమారి దేవేందర్15. గుగులోత్ సునీత వీరు నాయక్16. కొమ్ము స్వాతి రాహుల్

## బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నర్సింగం. వెంకటేశ్వర్లు ఎన్నిక..



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి. 03, తరంగాలు:బిఆర్ఎస్ పార్టీ కేసముద్రం పట్టణ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ నగర్ కు చెందిన నర్సింగం వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేసముద్రం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగుర వేయాలని తెలిపారు. 16 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మాయ మాటలతో గద్దె నెక్కి నేడు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజలు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..తనకు అప్పగించిన బాధ్యతలను తుచా తప్పకుండ పాటిస్తూ, పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ బాధ్యత తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ లో గులాబీ జెండా ఎగుర వేస్తామని పేర్కొన్నారు. తన ఎన్నిక కు సహకరించిన బిఆర్ఎస్ మండల, పట్టణ నాయకులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలు,కౌంటింగ్ సెంటర్‌ను

# పరిశీలించిన మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు

**శ్యాం ప్రసాద్ లాల్, ఐఏఎస్**



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి. 0 3, తరంగాలు:జిల్లా వ్యాప్తంగా (5) మున్సిపల్ పరిధిలోని మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, డోర్నకల్, మరిపెడ లలో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియన ఏర్పాట్లను మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, సెంట్ అగస్టిన్ హై స్కూల్ కౌంటింగ్ కేంద్రం ను పరిశీలించారు,ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం అధికారులు పక్కాగా సౌకర్యాలను కల్పించాలని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం ముగిసే వరకు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు త్రాగునీరు, చైర్స్, టెంట్స్, దివ్యాంగుల కోసం వీల్ చైర్స్, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య బృందం ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు, పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రానికి తరలించే క్రమంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ భద్రతా సిబ్బంది మధ్య పోలింగ్ బాక్సులు తరలించాలని, అభ్యర్థులకు సంబంధించి ప్రచార ముందస్తు అనుమతులు, ఖర్చుల వివరాలు, తదితర అనుమతులను సమయం లోగా తీసుకునే విధంగా అభ్యర్థులకు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు,మరిపెడ కేంద్రంలోనీ సెంట్ ఆగస్టీన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు, కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు,జనరల్ అబ్జర్వర్ వెంట నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి, స్థానిక మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణ ప్రసాద్, ప్రవీణ్ ఉన్నారు.

# 15 వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం.

**ప్రతి అడుగు గుగులోత్ సునీత వీరునాయక్ గెలుపు కోసమే..**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఫిబ్రవరి. 03, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీలోని15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగులోత్ సునీత వీరు నాయక్ ఇంటింటి ప్రచారం గెలుపు కోసం ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు సునీత వీరనాయక్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో తన అడుగులో అడుగు వేశారు. ఈ సందర్భంగా మంగళవారం జమలాపురం లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ మిట్టగడుపుల ఆనందం, గునుగంటి అశోక్, రుద్ర శ్రీకాంత్, బానోత్ తారా సింగ్, ఆంగోత్ రమేష్, వంగాల అశోక్, మంగీలాలు, కాసు సాయి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యరైతులు శిక్షణ

# సద్వినియోగం చేసుకోవాలి..



పాలేరు ఆర్సీ,03 ఫిబ్రవరి ( తరంగాలు) : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను అంశంపై 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మొదటి రోజు మంగళవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనట్లు పాలేరు మత్స్యపరిశోధన స్థానం అధిపతి డాక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బానోతు నాగులు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు, లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..ఈ మూడు రోజులు ఈ బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను శిక్షణ కార్యక్రమంలో మా మత్స్య శాస్త్రవేత్తలు రైతులకు ఫ్లాక్ తయారీ, లాభనష్టాలు, ఉపయోగాలు, ఫీడింగు, నీటి నాణ్యత, వ్యాధుల గురించి సంక్షిప్తంగా వివరిస్తారని, క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ విధానాన్ని చూపిస్తారని తెలిపారు. యంగ్ ప్రొఫెషనల్ కుమారి బానోతు దివ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు స్థితిగతుల గురించి మత్స్యకారులకు, రైతులకు మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టడానికి కావలసిన నీటి నాణ్యత ప్రమాణాలు అయినటువంటి పీహెచ్, డీఓ (ప్రాణవాయువు), అమ్మోనియా, నైట్రైట్, నీటి కాఠిన్యత, ఆల్కలినిటీ మొదలగు నీటి నాణ్యత ప్రమాణాల సగటు మోతాదుల గురించి, వాటి మేనేజ్మెంట్ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ నుంచి వాటర్ శాంపుల్స్ కలెక్ట్ చేసి వారి స్వహస్తాలతో కిట్స్ ద్వారా వాటర్ క్వాలిటీ పారామీటర్స్ ను నిర్ధారించారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టేటప్పుడు స్థల ఎంపిక గురించి ఫ్లాక్ తయారీ కోసం వాడే వివిధ రకాల ముడి పదార్థాలు గురించి, ఫ్లాక్ తయారీలో తీసుకోవలసిన మెలకువల గురించి, మేత పోషక విలువలు, మేత యాజమాన్యం గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. కార్యక్రమంలో కుమారి బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మట్టిదందా..

**-అంతా మాఇష్టం అంటున్న మాఫియా-లోయలను తలపిస్తున్న ప్రభుత్వ భూములు**
**-తమకేమీపట్టనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది-మైనింగ్ అధికారులు ఉన్నట్లా..? లేనట్లా..?**
**-నిత్యం కొనసాగుతున్న తోలకాలు-నిమ్మకు నీరెత్తినట్లు పోలీసుల తీరు..?**
**-బొందలగడ్డలుగా మారుతున్న గుట్టలు..-తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న మండలవాసులు**

పాలేరు ఆర్సీ,03ఫిబ్రవరి ( తరంగాలు) : కూసుమంచి మండలంలో మట్టి దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. ట్రాక్టర్లు, జేసీబీలతో కాకుండా మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు...అనుకున్నారో ఏమో..ఏకంగా టిప్పర్లు, మానూలు, ప్రొక్లెయినర్లతో గుట్టలను లోయలుగా మారుస్తున్నారు. ఇదేమని అడిగే వారు లేకపోవడంతో ఆడింది ఆట..పాడిందే పాటగా దందా విలసిల్లుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దందా అంతా సాక్షాత్తు పోలీస్ స్టేషన్ ఎదురుగా పొద్దస్తమానం జరగడం ఇక్కడ ప్రత్యేకత..కనీసం టిప్పర్లను, మానూ (లారీలను) ఆపిన నాథుడే ఉండకపోవడం ఇక్కడ దందాకు ఎవరు ఎంత సహకరిస్తున్నారో అద్దం పడుతుంది. కళ్లముందునుంచే సహజసంపద తరలిస్తుంటే కనీసం ఆ మట్టి తరలిస్తున్న వాహనాలను ఆపేందుకు సంబంధిత అధికారులు ఎందుకు సందేహం వ్యక్తం చేస్తున్నారో అర్థం కాని, అంతుచిక్కని ప్రశ్న..లోయలుగా మారుతున్న గుట్టలు.మట్టిదందా





మాఫియా చేతిలో గుట్టలు సైతం లోయలుగా మారుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం, మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏంమిటని..? మండలప్రజలు సాక్షాత్తు మండలకేంద్రంలో కొలువైన శివయ్య సాక్షిగా ప్రశ్నిస్తున్నారు. అక్రమార్కులకు అండగా ప్రభుత్వ జీతం తీసుకుంటున్న అధికారులే అండదండగా ఉంటున్నారనే అనుమానాలు బలపడడానికి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేనట్లు గుసగుసలు వినపడుతున్నాయిని త్యకళ్యాణంగా కొనసాగింపు.ప్రతిరోజు తెల్లవారుజామునుంచే మట్టి తరలిస్తున్నా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్, రవాణా అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని మండలప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో భక్తరామదాసు కాలువ కట్ట మట్టి అక్రమంగా తరలిస్తున్న జేసీబీ, టిప్పర్ పై సంబంధిత ఏఈ ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు తమ కళ్లముందే నిత్యం జరుగుతున్న దందాకు ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతు న్నారని ప్రశ్నిస్తున్నారుఅడ్డుకున్న అధికారులు.కూసుమంచి కేంద్రంలో జరుగుతున్న మట్టి దందాపై సోషల్ మీడియా వేదికగా మంగళవారం ప్రచారం జరగడంతో రెవెన్యూ అధికారులు తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ జ్యోతి వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి ఘటనాస్థలానికి చేరుకుని మట్టి తరలిస్తున్న వారిని ప్రశ్నించగా తాము తమ పట్టాభూమినుంచి మట్టి తరలిస్తున్నామని సమాధానం చెప్పడంతో పట్టాభూమి అయినా ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించిన తరువాతనే తరలించాలని తోలకాలు అప్పటివరకు నిలిపివేయాలని హెచ్చరించి నిలుపుదల చేయడం కొసమెరుపు

# గ్రామీణ క్రీడాకారులే మట్టిలో మాణిక్యాలు

జఫరగడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 3,(తరంగాలు ):మండలం లోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి సుమన్ ఆధ్వర్యంలో జఫర్గడ్ మండల స్థాయి సీఎం కప్ కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ తదితర క్రీడోత్సవాలు నిర్వహించారు. రెండవ రోజు బాలికల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నుండి మహమ్మద్ షఫీ అబ్జర్వర్గావిచ్చేసినారు.మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా షఫీ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు అని అన్నింటికీ తట్టుకునే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారని విద్యార్థులు క్రమశిక్షణ విద్య ఈ రెండింటిని క్రీడల ద్వారానే పొందుతారని సమాజంలో ఒక క్రీడాకారుడికి మంచి గౌరవం లభిస్తుందని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని వారు తెలిపారు క్రీడల ద్వారా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయ ని మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దబడతారని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని భవిష్యత్తులో సీఎం కప్ ఎన్నో వినూత్నమైన పద్ధతులు సంస్కరణలు





తీసుకురావడానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని వారు తెలిపారు.తదనంతరం అబ్జర్వర్ షఫీ కి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ జనగామ నుండి రాకేష్ తిమ్మంపేట గ్రామ సర్పంచ్ చాడ కవిత ఉపసర్పంచ్ రాకేష్ జఫర్గడ్ మండల క్రీడా కార్యదర్శి కూనూరు ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ స్థానిక ఫిజికల్ డైరెక్టర్ హరిత హిమత్ నగర్ పిటి వంశీకృష్ణ తమ్మడపల్లి (జి)ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ కేజీబీవీ జఫర్గడ్ ఫిజికల్ డైరెక్టర్ మహాలక్ష్మి సోషల్ వెల్ఫేర్ ఫిజికల్ డైరెక్టర్ రోజా కుమారి తిడుగు ఉన్నత పాఠశాల పి ఈ టి నరేష్ కూనూరు వాలీబాల్ కోచ్ మరియు పిఎం శ్రీ యోగ ఇన్స్ట్రక్టర్ చందా సాంబరాజు తిమ్మంపేట గ్రామపంచాయతీ సిబ్బంది మరియు మండల సిబ్బంది క్రీడాభిమానులు వివిధ క్లస్టర్లు,పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారుల జాబితాలు సిద్ధం చేసి ఎంపీడీవో కి అందజేసినట్లు మండల క్రీడా కార్యదర్శి ఆకుల సాయికుమార్ తెలిపారు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5,6 తారీకుల్లో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాల్లో జఫర్గడ్ మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు సాయికుమార్ తెలిపారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించిన పవన్ కళ్యాణ్ సతీమణి



హనుమకొండ,: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారుముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్కుమార్ శర్మలు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తదితరురులు పాల్గొన్నారు.

## రసవత్తరం.. బాన్సువాడ పుర రాజకీయం

బాన్సువాడ, : మున్సిపల్ ఎన్నికలతో బరిలోకి దిగే అభ్యర్థులు బస్తీమే సవాలంటున్నారు. అమి తుమి ం పోటా పోటీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. పార్టీ పెద్దల ఆశీర్వాదం కోసం వెంపర్లాడుతున్నారు. పార్టీ అభ్యర్థితో తమకే దక్కాలని రహస్య కలయికలకు అవకాశం కల్పిస్తున్నారు. బస్తీలో ఉన్న తమ ఓట్ల మద్దతు అంశాన్ని ప్రస్తావనకు తెచ్చి పార్టీ బి ఫాం తమకే లభించినట్లు వేడుకుంటున్నారుబాన్సువాడలో 'పుర' రాజకీయం రసవత్తరంగా మారుతుంది. పార్టీల ముఖ్య నేతలు బరిలోకి దిగే ఆశావావులతో పాటు, ఆయా పార్టీ నాయకులతో సమావేశాలతో సందడి చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీ నేతలు మున్సిపల్ ఎన్నికల సమరానికి జై కొడుతున్నారు.ంగా చైర్మన్ పీఠాన్ని అధిరోహించేందుకు వ్యూహాత్మక ధోరణిని ఆలంబించే చర్యకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. అందుకోసం రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ మున్సిపల్ ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో... పట్టణంలో ఉన్న 19 వార్డులను ఎలా మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలో... అన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరుపుతున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠంపై అధికార పక్షం, ప్రతిపక్షాలు ప్రత్యేక నజర్ పెట్టాయి. స్థానిక సంస్థల ఎన్నికల నుండి మొదలైన ముఖ్య నేతల రాజకీయాలు మున్సిపల్ ఎన్నికలపై కూడా ప్రభావం చూపనున్నాయి. అప్పజెప్పాలని ఎన్నికలను సవాల్ గా . పట్టణంలోని 19 వార్డులలో 10 వార్డులను గెలుచుకున్న పార్టీకే చైర్మన్ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని తమ సత్తాను చాటుకోవాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ దొంతమాల సంతోష్



జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 3,(తరంగాలు): ఓబులాపూర్ గ్రామంలో పశు వైద్యశాఖ వారు పశువులకు ఉచిత నట్టల నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా సర్పంచ్ దొంతమల్ల సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొని పశువులకు నట్టల నివారణ మాత్రలు తప్పకుండా వేయించాలని అలాగే డాక్టర్ల సలహాలు సూచనలు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపెల్లి సమ్మయ్య, వార్డు మెంబర్లు, లొంక మహేందర్, చీపురు వెంకటస్వామి,కారోబార్ మొగలగాని అశోక్, అలుగోజు శేఖర్, దొంతమాల పుల్లయ్య,లింగంపల్లి బాబూరావు,చిన్నపాక సోమయ్య,ఎండీ జానీ,వెటర్నరీ డాక్టర్లు,గ్రామస్తులు, కందిక సురేష్,కందిక సుగుణ, చీపురు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 69 వ బాక్సింగ్ జాతీయ జాతీయస్థాయి పోటీలకు జనగామ జిల్లా విద్యార్థిని ఎంపిక



జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 3,(తరంగాలు): మండలంలోనీ హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన తాటికాయల చరిష్మా బాక్సింగ్ లో 69 వ ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ శీలం పార్థసారథి తెలిపారు. 69 వ జాతీయ స్థాయి పోటీలు ఈనెల 5 నుండి 9 వరకు కర్ణాటక రాష్ట్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిక అయినా విద్యార్థిని చరిష్మా ని మాజీ ఓలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ స్వామి చరణ్, మాజీ బాక్సింగ్ జిల్లా సెక్రటరీ నర్సింహులు,కోచ్ లు మామిడిపల్లి రమేష్,సందేల శాంసన్, కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి,పి.ఈ.టి వనమాల,ప్రియదర్శిని, కళాశాల బృందం సిబ్బంది ఆనందంగా ఉందని అన్నారు.చరిష్మా రెండవ సారి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అని చరిష్మా తల్లిదండ్రులు చిరంజీవి,అపర్ణ తెలిపారు.గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమయ్య అభినందనలు తెలిపారు. మన గ్రామం నుండి చరిష్మా ఎంపిక కావడం అదృష్టం గా భావించి మన రాష్ట్రానికి పతకాలు తీసుకోని రావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఇంతల రాజు, ప్రజాప్రతినిధులు,బంధువులు అభినందనలు తెలిపారు.

# ఆలేరు పీఠం అధిరోహించేదెవరో?

## టర్లకు అంతు చిక్కని రాజకీయం-మలుపులు తిరుగుతున్న ఆలేరు మున్సిపల్ రాజకీయం

ఓఆలేరు, ఫిబ్రవరి 3 తరంగాలు

: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు మున్సిపాలిటీలో రెండవ సాధారణ ఎన్నికలలో చైర్మన్ పీఠం ఎవరిని వరించనున్నదోనన్న చర్చ వేడివేడిగా జరుగుతున్నది. మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు హోరాహోరీగా తలపడనున్నాయి. రిజర్వేషన్ వివరాలు బీసీ మహిళగా ప్రకటించడంతో ఆశావాహుల్లో ఉత్కంఠత నెలకొంది. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో మొత్తం 13,632 ఓటర్లు ఉన్నారు. వీరిలో 6,671 పురుషులు, 6,960 మహిళలు, ఇతరులు ఒక్కరు ఉన్నారు. చైర్మన్ పీఠంపై అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కూడా కన్నేసినట్టు తెలుస్తోంది. దీంతో పీఠంపై కూర్చునే బీసీ మహిళ ఎవరనేది ఉత్కంఠగా మారిపోయిందికాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు. మున్సిపాలి టీని హస్తగతం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. పురపాలికలోని మొత్తం12 వార్డులను గెలిచేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. నియోజకవర్గంలో వివాదరహితుడిగా జనం మెప్పు పొందిన ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నేతృత్వంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకుంది. ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఆలేరు మున్సిపాలిటీ కావడంతో చేజిక్కించుకోవడానికి ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటు న్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఇటీవల కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అయితే ఎంతవరకు సఫలీకృతులవుతారనేది చూడాల్సి ఉందిమాజీ ఎమ్మెల్యేకు అనుకూలించేనా...?బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. అయితే, శాసనసభ ఎన్నికల్లో పరాజయం తర్వాత మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు, కార్యకర్తలకు రైతుల సమస్యలకు అందుబాటులో ఉండటం ఈ ఎన్నికల్లో అనుకూలంగా మారే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమకు తోడ్పడుతాయని బీఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు. వీరి కోరికలు ఎంతవరకు నెరవేరుతాయి అనేది వేచి చూడాలిపావులు కదుపుతున్న బీజేపీ.పాగా వెయ్యాలని చూస్తుంది.పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేసినట్టు విశ్వసనీయ సమాచారం ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని బిజెపి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది కేంద్ర ప్రభుత్వ పథకాలను బలంగా ప్రచారం చేయడం ద్వారా లబ్ధి పొందాలని పట్టణ ప్రజలు విశ్లేషిస్తున్నారు. నామినేషన్ల విత్ డ్రఅన్ని ప్రధాన పార్టీలలో ఒక్కొక్క వార్డులో ప్రధాన పార్టీ అభ్యర్థులు పార్టీలోని అసమ్మతి నేతలు కూడా








నామినేషన్ వేశారు, పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులకు బీ ఫామ్ లు ఇచ్చారు. అయితే అసమ్మతి నేతలను బుజ్జగించి వారికి అనువైన నామినేట్ పదవులు ఇస్తామని వాగ్దానం చేసి నామినేషన్లను ఉపసంహరించుకునేలా చేశారు. అయినప్పటికీ ఒకరిద్దరూ పోటీలోనే ఉండడం గమనార్హం. ఏది ఏమైనా ఆలేరు చైర్మన్ పీఠంను అధిరోహించేది ఎవరు అనేది తేలాలంటే ఎన్నికలు ముగిసే వరకు ఆగాల్సిందే.

# పవన్ కుమార్‌ను అత్యంత కిరాతకంగా చంపిన వారిని అరెస్ట్ చేయాలి

**మృతిని బంధువులని, పోలీసులన్నీ తప్పు దోవ పట్టిస్తున్న కాలేజీ యాజమాన్యం..-మృతుడు కుటుంబానికి శ్రీ చైతన్య యాజమాన్యం రూ. కోటి పరిహారం చెల్లించాలి..-అనకాపల్లి శ్రీ చైతన్య కాలేజీ వద్ద విద్యార్థి, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా-విద్యార్థి, ప్రజా సంఘాలు డిమాండ్..**

అనకాపల్లి : అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట గ్రామానికి చెందిన క మొల్లి పవన్ కుమార్ విజయవాడ దగ్గర పోరంకి శ్రీ చైతన్య కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న పవన్ కుమార్ ను అత్యంత కిరాతకంగా చంపిన వారిని అరెస్ట్ చేయాలని, మృతుడు కుటుంబానికి శ్రీ చైతన్య యాజమాన్యం పరిహారం చెల్లించాలని అనకాపల్లి శ్రీ చైతన్య కాలేజీ వద్ద విద్యార్థి, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్ఐ సెక్రటరీ విజయ్ కుమార్ అధ్యక్షుడు బాలాజీ మాటలాడుతూ శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్న సీనియర్, తోటి విద్యార్థులు దారుణంగా కొట్టి చంపడం జరిగిందని, కానీ శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం మృతిని బంధువులని, పోలీసులన్నీ తప్పు దోవ పట్టించి ఆత్మహత్యగా చిత్రీకరించడానికి తీవ్రంగా ఖండించారు. ఎవరైతే విద్యార్థికి మృతి కి కారణం అయిన వారిని అరెస్ట్ చేయాలని, డిమాండ్ చేశారు. అదేవిధంగా సాక్షాదారాలను రూపుమాపటానికి ప్రయత్నించిన యాజమాన్యం పైన కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని కోరారు. అత్యంత నిర్లక్ష్యం నిర్లక్ష్యంగా, పర్యవేక్షణ, వల్ల విద్యార్థుల చేత కిరాతకమైన దాడికి గురై మృతి పవన్ కుమార్ ని హత్యను వక్రీకరించి రూపుమాపడానికి ప్రయత్నించడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, మృతుడు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్య మీద విద్యా శాఖ మంత్రి లోకేష్ న్యాయం జరిగేలా స్పందించాలి అని డిమాండ్ చేసారు .మృతుడి కుటుంబానికి న్యాయం




జరిగే వరకు పోరాటం చేస్తాం అని తెలియజేసారు కార్యక్రమంలో ఎస్. ఎఫ్. ఐ జిల్లా సభ్యులు పి. కృపా, తథిదరులు పాల్గొన్నారు.

# బీఫామ్ అదృష్టం ఎవరిని వరించునో?

మరిపెడ ,ఫిబ్రవరి 3 తరంగాలు

మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికలు రసవత్తంగా మారనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగియగా, శనివారం నామినేషన్లు పరిశీలన పూర్తయింది. అయితే మరిపెడ మున్సిపాలిటీలో ఒక్కో వార్డులో అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీల నుంచి నలుగురు కంటే ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేయడంతో ఆయా పార్టీలకు సమస్యగా మారింది. బీ ఫామ్ అదృష్టం ఎవరికి వరించునో అంటూ నాయకుల్లో ఉత్కంఠ నెలకొన్నది. బీఫామ్ కోసం ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశారుపార్టీలో తనకున్న పట్టును పై స్థాయి వరకు నాయకులతో ఉన్న సన్నిహిత్యాన్ని ఆసరాగా చేసుకోని గాడ్ ఫాదర్ల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. మరిపెడ మున్సిపాలిటీలో ఎమ్మెల్యేతో పాటు సీనియర్ల అండదండలు ఆశీస్సులు తమకే ఉన్నాయంటూ ఒకటికి రెండుసార్లు కలిసి తమ పరిస్థితిని వివరిస్తున్నారు. మరిపెడ మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా మొత్తం 139 మంది అభ్యర్థులు ఇప్పటికి నామినేషన్ దాఖలు చేశారు.ఫిబ్రవరి 3న నామినేషన్ల విత్ డ్రా గడువు ముగియనున్నది. ఏ వార్డులో ఎవరిని విత్ డ్రా చేయిస్తారో ..ఎవరిని బరిలో ఉంచుతారనే ఉత్కంఠ నెలకొంది. మరిపెడ మున్సిపల్ మున్సిపాలిటీ ఏర్పడ్డాక రెండో సారి జరుగుతున్న ఎన్నిక కావడంతో సర్వత్ర




ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించామని అధికార పార్టీ నేతలు తెలిపారు. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యతనిస్తూ, జనాధారణ , పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం.అయితే ఇటు ఎమ్మెల్యేతో పాటు పార్టీ అధిష్టానం కూడా నిర్వహించిన సభలో తమ పేరు ఉందో లేదో బి ఫామ్ తమకు వస్తుందా లేదో అంటూ ఉత్కంఠ నెలకొన్నది. ఇప్పటివరకు పార్టీ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని సైతం ప్రకటించలేదు. ఈ క్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఆరుగురు

# ఆసక్తికరం.. అగ్ లూమినా అద్భుతం

హైదరాబాద్,ఫిబ్రవరి 3 తరంగాలు

హైదరాబాద్ మలక్‌పేట్‌లోని సెయింట్ జోసె ఫ్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. 'అగ్ లూమినా ప్రతిభ ను ప్రకాశింపజేస్తూ, గొప్పదనాన్ని చాటుకుం టూ' థీమ్‌తో హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్స్‌లో రెండు రోజుల పాటు ఈ కార్యక్ర మం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కమ్ ట్యాక్స్ ఎం. అని ల్‌కుమార్, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. వి.బాలకిష్టారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేష న్ హబ్ సీఈఓ, ఐఏఎస్ అధికారి ధాత్రి రెడ్డి, ప్రిన్సిపాల్ యూ. ఏ.సుందరి పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన ఏ విజన్ దట్ బికేమ్ ఎ లెగసీ అనే నృత్యనాటిక విశేషంగా ఆకట్టుకుంది. ఐసీఎస్ ఈ 2025 బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకా లు అందజేశారు. రెండు రోజుల అగ్ లూమి నా సిల్వర్‌జూబ్లీ సాంస్కృతిక ఉత్సవం అత్యంత వైభవంగా ముగిసింది.

# 7న క్యాబ్, ఆటోలు బంద్

**మద్దతు ప్రకటించిన తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్, ఇతర సంఘాలు**



హైదరాబాద్,ఫిబ్రవరి 3 తరంగాలు

ఓలా, ఉబర్, రాపిడో, పోర్టర్ తదితర సంస్థల తీరుకు నిరసనగా డ్రైవర్లు సమ్మె సైరన్ మోగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, అగ్రిగేటర్ సంస్థ ల దోపిడీకి వ్యతిరేకంగా ఫిబ్రవరి 7న దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా బ్రేక్‌డౌన్ నిర్వహి స్తున్నట్లు యాప్ ఆధారిత రవాణా కార్మిక సంఘాలు ప్రకటించాయి. దీంతో ఆ రోజు న క్యాబ్, ఆటో, బైక్ టాక్సీ సేవలు పూర్తిగా నిలిచిపోను న్నాయిమోటారు వాహన అగ్రిగేటర్ మార్గదర్శకాలు నోటిఫికేషన్ అమల్లోకి వచ్చినా, కంపెనీలు వాటి ని తుంగలో తొక్కుతున్నాయని కార్మిక సం ఘాలు మండిపడుతు న్నాయి. ఇష్టారాజ్యంగా చార్జీలను నిర్ణయిస్తూ, డ్రైవర్ల పొట్టకొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాయి. ప్రయాణికుల నుంచి సర్ చార్జీల పేరుతో భారీగా వసూలు చేస్తున్న సంస్థ లు.. డ్రైవర్లకు మాత్రం నామమాత్రపు ఆదాయాన్ని ఇస్తూ, కమిషన్ల పేరుతో దోచుకుంటున్నాయని ఆరోపించారుపెరిగిన ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చు లు, ఇన్సూరెన్స్ భారం డ్రైవర్ల మీదే పడుతుండటంతో తాము తీవ్ర అప్పుల్లో కూరుకుపో తున్నామ ని వాపోతున్నారు. ఈ సమ్మె ద్వా రా ప్రభుత్వాల ముందు ప్రధానంగా రెండు డిమాం డ్లను ఉంచుతున్నా రు.. ఆటోలు, క్యాబ్స్, బైక్ టాక్సీలకు సంబంధించి కనీస ప్రాథ మిక చార్జీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే తక్షణమే నోటిఫై చేయాలి. ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు గుర్తింపు పొందిన డ్రైవర్ యూనియ న్లతో చర్చలు జరపాలి.కమర్షియల్ సేవల కోసం ప్రైవేట్ వైట్ ప్లేట్, నాన్-కమర్షియల్ వాహనాలను వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించాలి. లేదా ప్రస్తుత చట్టాల ప్రకారం వాటిని కమర్షియల్ కేటగిరీలోకి మార్చాలి. యాప్ ఆధారిత రవా ణా రంగంలో న్యాయమైన, చట్టబద్ధమైన నియంత్రణ కోసం ప్రభుత్వాలు తక్షణమే చర్చలు ప్రారంభించాలని యూనియన్లు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో లక్షలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించాయి.ఈ ఆల్ ఇండియా బ్రేక్‌డౌన్‌కు తెలంగాణ గిగ్ , ప్లాట్‌ఫారమ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలాఉద్దీన్, బీఆర్టీయూ అధ్యక్షుడు అత్తినమొని నాగేష్ కుమార్, వెంకటేశం, అబ్దుల్ రావూఫ్, అలీ బాఖ్రీ, సతీష్ కుమా, ఆర్.కే. రెడ్డి తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## దేవతల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 3 తరంగాలు

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్క పల్లి మండలం మాదాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో మంగళ వారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ౨ ఈ బ్రహ్మోత్సవాలకు హాజరైన ఆయన,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆల య ప్రాంగణంలో భక్తులు, గ్రామ ప్రజలతో కొంతసేపు ముచ్చటించి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. తీన్మార్ మల్లన్న మాట్లాడు తూ.. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ అభివృద్ధి

# లోక్‌సభలో లొల్లి

## టేబుళ్లపైకి ఎక్కి.. కాగితాలు చించి విసిరిన కాంగ్రెస్ సభ్యులు- 8 మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 తరంగాలు**

'అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలపై నాలుగు నెలలుగా ప్రతిష్టంభన నెలకొంది. నాలుగు నెలలుగా లేని వాణిజ్య ఒప్పందం ఒక్కరోజులోనే ఎలా జరిగింది? ప్రధాని మోదీ అమెరికా ఒత్తిళ్లకు లొంగిపోవడం వల్లే ఈ పరిణామం జరిగింది. భారత కార్పొరేట్ శక్తి ఆదానీపై అగ్రరాజ్యంలో కేసులు నమోదు కావడం వల్లే ప్రధాని రాజీ పడ్డారు.తద్వారా యావత్ భారత దేశ రైతుల కష్టాన్ని ఆ దేశానికి అమ్మేశారు' అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం జరిగిన చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె 'ఆత్మకథ' పుస్తకంలోని కొన్ని అంశాలను రెండో రోజూ సభలో ఉటంకించారుఆ పుస్తకంలో నరవణె 2020 భారత్‌లోకి చైనా యుద్ధ ట్యాంకర్ల ప్రవేశించాయని రాశారని, దీనిపై ఓ ప్రముఖ మ్యాగజైన్ ఓ కథనం ప్రచురించిందని పునరుద్ఘాటించారు. దీంతో బీజేపీ ఎంపీ లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాహుల్‌గాంధీ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. నరవణే ఆత్మకథ ఒక అముద్రిత రచన అని పేర్కొన్నారు. దీంతో సభలో గందరగోళం నెలకొం ది. ఈ క్రమంలో రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగేందుకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. సభలో ఒక ప్రతిపక్ష నేత గొంతునొక్కే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు8 మంది ఎంపీల సస్పెన్షన్‌లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదే పదే చైనా చొరబాటు అంశాన్నిప్రస్తావిస్తూ ఉండటంతో సభలో గందరగోళం నెలకొంది. పలువురు కాంగ్రెస్ ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లారు. వారిలో కొందరు సభ్యులు టేబుళ్లపైకి ఎక్కి కాగితాలు చించి విసిరేశారు. సభ్యుల ప్రవర్తనపై లోక్‌సభ ప్యానల్ స్పీకర్లలో ఒకరైన కృష్ణప్రసాద్ తెన్నేటి స్పీకర్ స్థానంలో ఉండి తీవ్రంగా స్పందించారు. సభను తాత్కాలికంగా వాయిదా వేశారు.అలాగే క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడిన ఎంపీలు అమరీందర్ సింగ్

రాజావారింగ్, గుర్జీత్‌సింగ్ ఓజా, హిబీఈడెన్, డీన్ కురియకోస్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాణిక్కఠాగూర్, ప్రశాంత్ యాదోరావ్ పడోలే, ఎస్ వెంకటేశన్‌ను బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి సస్పెండ్ చేశారు. సభ్యులు హద్దులు మీరారని, సభా గౌరవానికి భంగం కలిగించారని ఆయన పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందం వెనుక చీకటి కోణం లోక్‌సభ వాయిదా తర్వాత ప్రతిపక్ష నేత పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడా రు. చైనా చొరబాటు అంశంపై మాట్లాడేందుకు సభలో తనకు అవకాశం లభించలేదని మండిపడ్డారు. ప్రధాని మోదీ అగ్రరాజ్య ఒత్తిళ్లకు లొంగి భారత దేశ ప్రయోజనాలను ఫణంగా పె ట్టారని ఆరోపించారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం వెనుక చీకటి కోణం ఉందని అభిప్రాయపడ్డారుతన ప్రతిష్ఠ దెబ్బతింటుందనే భయంతోనే అమెరికాతో మోదీ లొంగిపోయారని విమర్శించారు. అలాగే అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్న 'ఎప్‌స్టెయిన్ ఫైల్స్' అంశాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. ఆ ఫైల్స్లో ఉన్న విషయాల వల్ల ప్రధానిపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని, అందుకే ఆయన భయపడుతున్నారని ఆరోపణలు చేశారు. తన ప్రతిష్టను నిర్మించిన వారే ఇప్పుడు దానిని కూల్చేస్తున్నారని రాహుల్ పేర్కొన్నారు.ప్రతిపక్ష నేత గొంతునొక్కుతున్నారు!లోక్‌సభలో తాను ప్రసంగించేందుకు అవకాశం ఇవ్వకపోవడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈమేరకు స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. జాతీయ భద్రత వంటి కీలక అంశాలపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయకుండా అడ్డుకోవడం అప్రజస్వామికమని ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంలో జాతీయ భద్రత అంశం ముఖ్యభాగమని, ఆ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారుమాజీ ఆర్మీ చీఫ్ నరవణే అముద్రిత ఆత్మకథలో చైనా చొరబాటుపై రాసిన విషయాలపై అభిప్రాయపడ్డారు. స్పీకర్ నిష్పాక్షికంగా ఉండాలని, ప్రతిపక్షాల హక్కులను కాపాడాల్సిన రాజ్యాంగపరమైన బాధ్యత ఆయనపై ఉందని గుర్తు చేశారు.

# భగీరథ యత్నం.. చివరి దశలో పోలవరం

## ఏడాదిన్నరలో ఎంతో పురోగతి-కొత్త ప్రభుత్వంలో ఇప్పటికే రూ.4,747 కోట్ల ఖర్చు-పుష్కరాలకు పూర్తి చేయాలని లక్ష్యం



**పోలవరం ఫిబ్రవరి 3 తరంగాలు**

ఆంధ్రప్రదేశ్ జీవనాడి... ప్రజల చిరకాల స్వప్నం.. రాష్ట్రం నలుమూలలకూ జలఫలాలు పంచే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చివరి అంకంలోకి వచ్చింది. సమీప భవిష్యత్తులోనే ఈ ప్రాజెక్టు కల సాకారమయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 జూన్ కల్లా అంటే గోదావరి పుష్కరాల నాటికే ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. పోలవరం నుంచి ఈనాడు ప్రతినిధులుగోదావరి పుష్కరాల (2027 జూన్) నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యం చేరుకునేలా పనులు సాగుతున్నాయని జనవరి చివరి వారంలో ప్రాజెక్టును సందర్శించిన విదేశీ నిపుణుల బృందమూ అభిప్రాయపడింది. 'పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేం. అన్ని సాంకేతిక సమస్యలు ఇందులో ఇమిడి ఉన్నాయి' అని వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి జలవనరులశాఖ మంత్రి చేతులత్తేశారు. 2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ఆ సవాళ్లను అధిగమించి అనతికాలంలోనే మంచి ఫలితాలను చూపించింది. కేంద్ర ప్రభుత్వం అడ్వాన్సుగానే నిధులూ ఇస్తోంది. పోలవరంలో ఇక మిగిలి ఉన్నది ప్రధాన డ్యాం నిర్మాణమే. మరో వైపు కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులూ వేగంగా పూర్తవుతున్నాయి. అప్పటికి తొలిదశ పునరావాసమూ పూర్తి చేయనున్నారు.ఎడమ టన్నెల్‌లో వేగంగా జరుగుతున్న పనులురాష్ట్రంలో 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి పరిస్థితి ఏమిటి? ఇప్పుడు ఏ స్థాయిలో ఉందంటే...కాఫర్ డ్యాం పనుల్లో2024 ఏ జూన్ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు నిర్మించినా సరైన ప్రమాణాలు పాటించకపోవడం, సీపేజీ పరిమిత స్థాయిలోనే ఉండేలా చూసుకోవాలని 2024కు ముందు కేంద్ర నిపుణులు హెచ్చరించినా పెడచెవిన పెట్టడంతో పెద్ద సమస్య ఏర్పడింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు నిర్మించిన ఫలితం లేకుండా పోయింది. ఆ రెండు డ్యాంల వల్ల మధ్యలో ప్రధాన డ్యాం నిర్మించే చోట నీళ్లు చేరకూడదు. పనులు సజావుగా చేసుకునేలా ఉండాలి. అలాంటిది ఎగువ కాఫర్ డ్యాం సీపేజీ ఎక్కువై ప్రధాన డ్యాం ప్రాంతం గోదావరిని తలపించేలా ఉండేది. పనులు ఎలా చేయాలా అని తలలు పట్టుకునే స్థితి.2026 ఏ ఫిబ్రవవిదేశీ నిపుణుల బృందం ఇప్పటికే ఆరుసార్లు పోలవరం ప్రాజెక్టును సందర్శించింది. సాంకేతిక సమస్యలపై అధ్యయనం చేస్తూ కేంద్ర జలసంఘం, వివిధ కేంద్ర సంస్థల నిపుణులతో మేధోమథనం చేసి ఆయా సమస్యలపై పరిష్కారాలు సూచిస్తోంది. ఎగువ కాఫర్ డ్యాంను ఆనుకుని బట్రస్ డ్యాం నిర్మించాలని వారు సిఫార్సు చేశారు. దీంతో 2025 జూన్ నాటికి బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేశారు. దీనివల్ల వరదలు వచ్చే సమయానికి సీపేజీ బాగా తగ్గింది. మిగిలిన సీపేజీ నీటిని ఎప్పటికప్పుడు పంపులు పెట్టి బయటకు తోడేశారు. ఎప్పుడూ లేనట్లు ఒక వైపు వరదలు ఉన్నా ఎలాంటి అవాంతరాలూ లేకుండా పోలవరంలో 2025 జులై నుంచి నవంబరు వరకు పనులు చేశారు2024 ఏ జూన్ వైకాపా ప్రభుత్వం సకాలంలో ఎగువ కాఫర్ డ్యాం గ్యాప్‌లు పూడ్చకపోవడంతో సమస్యలు ఏర్పడ్డాయి. హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందమూ ఇదే చెప్పింది. 2020 జులైలో ఆ గ్యాప్‌ల మధ్య నుంచి వచ్చిన వరద ప్రవాహ తాకిడికి ప్రధాన డ్యాం ప్రాంతంలో అగాధాలు ఏర్పడ్డాయి. 2026 ఏ ఫిబ్రవఅగాధాలను పూడ్చి వేశారు. ఇసుకతో నింపి వైబ్రో కాంపాక్షన్ చేశారు. నేలను ట్రీట్ చేశారు. సమస్య పరిష్కారమైందినిధుల సాధన.. పునరావాసంలో ముందడుగుల2024 ఏ జూన్ ఈ ప్రాజెక్టుకు రూ.55,455 కోట్లకు సాంకేతిక సలహా కమిటీ ఆమోదం 2019 ఫిబ్రవరిలోనే ఇచ్చినా కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకోలేదు. తొలిదశలో ం41.15 మీటర్ల స్థాయిలో నీళు నిలబెట్టేందుకు అవసరమైన నిధులు ఇవ్వాలంటూ జగన్ సర్కార్ ప్రతిపాదించింది. 2024 మే నాటికి రూ.2,697 కోట్ల బిల్లులు పోలవరంలో కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేది2026 ఏ ఫిబ్రవపోలవరంలో ఏడాదిన్నర కాలంలోనే రూ.4,747 కోట్ల విలువైన పనులు, పునరావాసానికి సంబంధించి ఖర్చు చేశారు. తొలిదశలో మిగిలి ఉన్న పనులకు అవసరమైన రూ.12,157 కోట్లు కేంద్రం అడ్వాన్సుగా ఇస్తామని ప్రకటించింది. అలాగే అందిస్తోంది. ఇప్పటికే కేంద్రం ఇచ్చిన రూ.4,318 కోట్లను రాష్ట్రం ఖర్చు చేసింది. మూడో విడత అడ్వాన్సు నిధులు త్వరలో రానున్నాండయాఫ్రం వాల్ పనులు నాడు..నేడు 2024 ఏ జూ2020 వరదల్లో డయాఫ్రం వాల్ ధ్వంసమైతే ఏడాది తర్వాత కానీ ఆ విషయం గుర్తించలేదు. తదుపరి నిర్ణయాలు మరింత ఆలస్యమయ్యాయి. కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలా లేక పాత డయాఫ్రం వాల్ మరమ్మతులు చేయాలా అన్నది కూడా అప్పటికి తేల్చలేదు.2026 ఏ ఫిబ్రవకొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాత డయాఫ్రం వాల్ స్థానే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడమే మంచిదని కేంద్ర జలసంఘం నిర్ణయించింది. 2025 జనవరిలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమయింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని బావర్ కంపెనీ పేర్కొంది. 65,352 చదరపు క్యూబిక్ మీటర్ల మేర పని చేయాలి. ఇప్పటికి 59,490 చదరపు క్యూబిక్ మీటర్ల పని పూర్తైంది. 1,350 మీటర్ల పొడవునా నిర్మించాలి. 1,128 మీటర్ల మేర నిర్మాణం పూర్తయింది. అంటే 91 శాతం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణమూ పూర్తయింది. ఫిబ్రవరి నెలాఖరుకు మొత్తం పూర్తవుతుందిఇక ప్రధాన డ్యాం నిర్మాణమే మిగిలింకొత్త డయాఫ్రంవాల్ ఇదే.. 91శాతం పూర్తైంది. దీన్ని ఆనుకొని అటూఇటూ జరుగుతున్న ప్రధాన రాతి, (రాతి, మట్టి కట్ట) డయాఫ్రం వాల్ నిర్మించిన ప్రాంతంలో ప్రధాన డ్యాం రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు. గ్యాప్ 1, గ్యాప్ 2 భాగాలుగా ఈ పని చేయాల్సి ఉంది. గ్యాప్ 1 ప్రధాన డ్యాం ఆకృతులకు కేంద్ర జలసంఘం ఆమోదం లభించింది. డ్రాయింగులు కూడా పూర్తయ్యాయి. ప్రధాన డ్యాం గ్యాప్ 1 ం25 మీటర్ల నుంచి ం53.32 మీటర్ల వరకు నిర్మించాల్సి ఉంది. మొత్తం 584 మీటర్ల పొడవు. 12 లక్షల క్యూబిక్ మీటర్ల మేర పని చేయాలి. కిందటి ఏడాది నవంబరు నెలలో పనులు ప్రారంభించి 1.61 లక్షల క్యూబిక్ మీటర్ల పని చేశారప్రారంభమైన ప్రధాన డ్యామ్ పనులు గ్యాప్ 2 ప్రధాన డ్యాం ఆకృతులకు విదేశీ నిపుణుల బృందం సూత్రప్రాయంగా ఆమోదం తెలియజేసింది. వారి నుంచి లిఖిత పూర్వకంగా అనుమతులు రావాలి. ఈ డ్యాం 1.74 కిలోమీటర్ల మేర నిర్మించాలి. ప్రస్తుతం ఇసుక రీచ్‌లో ం26 మీటర్ల వరకు ఎంబ్యాంక్‌మెంట్ నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. ఆ ప్రాంతంలో పనులు జరుగుతున్నాయి కుడి కాలువ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తవుతాయి పోలవరంలో తొలిదశలో ం41.15 మీటర్ల స్థాయికి నీళ్లు నిలబెట్టనున్నారు. ఆ మేరకు 38,060 నిర్వాసిత కుటుంబాలను తరలించాల్సి ఉంది. ఇప్పటికే 16,291 కుటుంబాలను తరలించారు. మరో 21,769 కుటుంబాలను తరలించాల్సి ఉంది. ఇంకా 49 పునరావాస కాలనీలను పూర్తి చేయాలి. ఇందు కోసం మార్చిలో టెండర్లు ఖరారు

# బరిలో 12,993 మంది 6,701 మంది ఉపసంహరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 తరంగాలు**

అలకలు.. బుజ్జగింపులు.. బెదిరింపులు.. తోపులాటలు.. ధిక్కరణలు.. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మున్సిపాలిటీలు, కార్పొరే షన్లలో నెలకొన్న పరిస్థితి ఇది. అన్ని ప్రధాన పార్టీలకూ తిరుగుబాట్ల బెడద తాకింది. అతికష్టమ్మీద చాలామందిని ఉపసంహరించుకునేలా చేసినప్పటికీ మొరాయించిన కొద్దిమంది స్వతంత్రులుగానే రంగంలో మిగిలారు. మొత్తంగా ఉపసంహరణల పర్వం పూర్తయిన తర్వాత రాష్ట్రంలోని 2,996 వార్డులకు 12,993 మంది పోటీలో నిలిచారు. 6,701 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసిన వారు ఉపసంహరించుకునే గడువు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. ఒకే వార్డుకు ఒకే పార్టీ నుంచి నలుగురైదుగురు పోటీపడటంతో అనేక చోట్ల నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. గద్వాలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు సరిత వర్గాల మధ్య వివాదం తలెత్తింది. మంగళవారం ఉదయమే కృష్ణమోహ న్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వగా.. సరిత వర్గీయులు ఏడుగురు తామూ పోటీలో కొనసాగుతామని ప్రకటించారు మిర్యాలగూడలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన ఇద్దరు కుమారులు, భార్యతో నామినేషన్లు దాఖలు చేయించడం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

# ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టులు కోళ్ల రైతులకే



**అమరావతి ఫిబ్రవరి 3 తరంగాలు**

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టులను కోళ్ల రైతులకే ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కోళ్ల రంగాన్ని బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని, అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో వ్యవసాయ అనుబంధశాఖలపై సమీక్షించారు. 'ఆంధ్రప్రదేశ్‌ను అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. దీన్ని 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాలకు విస్తరించాలి' అని చెప్పారు. 'ప్రకృతి ఉత్పత్తుల సాగు నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సౌకర్యాలను జూన్ నాటికి కల్పించాలి. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతా శిక్షణ తరగతులు నిర్వహించాలి' అని సూచించారు.విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్..విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మాణానికి చంద్రబాబు ఆమోదం తెలిపారు. డిజి రైతుబజార్ యాప్‌ను ఆయన ఆవిష్కరించారు. వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్‌లను ప్రారంభించారు. ఇందులో 9,512 యంత్రాలు ఉన్నాయని, రైతులు తమకు అవసరమైనవి వీటిద్వారా బుక్‌చేసి తీసుకోవచ్చన్నారుఅమెరికా, ఈయూతో వాణిజ్య ఒప్పందాలతో రైతులకు అవకాశాలఅమెరికా, యూరోపియన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల వల్ల రాష్ట్రం నుంచి ఒయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు అవకాశం కలిగిందని, అయితే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని చంద్రబాబు చెప్పారు. ఎంవోయూ కుదుర్చుకున్న ఆహారశు ద్ధి సంస్థలు త్వరితగతిన యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. 'మామిడి, కోకో, జీడి, కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుకు అవకాశాలున్నాయి. రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలి. అరటి ఎగుమతుల్లో వెనకబడ్డాం. దానిపై దృష్టి పెట్టాలి' సంబంధించి కేంద్ర విధానాలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని సూచించారు. పంటల వారీ పండగలు'కుప్పంలో పూల పండగ నిర్వహించిన విధంగానే.. రాష్ట్రంలో సాగయ్యే పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పండగలు నిర్వహించాలి.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com